నేటి దినపత్రిక
18వ వసంతం
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
శుక్రవారం,10 జనవరి 2025 8 పేజీలు

## జూదం నిషేధం అంటూ పోలీసుల
## ప్రచారం, మరోపక్క బరుల సన్నాహాలు





**ఎలమంచిలి,మేజర్‌న్యూస్:** మండలంలో పలు గ్రామాలలో పోలీసులు, ఆటో పెట్టి కోడిపందాలు గుండాట జోధాలు నిషేధమని, అట్టి వారిపై చర్యలు తీసుకుంటామని టామ్ టామ్ వేస్తున్నారు, దీనికి భిన్నంగా జోధాలు నిర్వహించే వారు కోడిపందాల బరులను సిద్ధం చేస్తున్నారు, దీన్నిబట్టి చూస్తే ప్రతి సంవత్సరం పోలీసుల ఆర్భాటం పరిపాటిగా మారింది, కనీసం జోదరులు క్రీడల కోసం సన్నద్ధం చేస్తున్న బరులపై పోలీసులు చర్యలు తీసుకోకపోవడం, విడ్డూరంగా ఉందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

## కోడి పందాలు,జూద క్రీడలను
# అడ్డుకోండి

- సంక్రాంతి పేరిట జంతుహింస జరగకుండ చూడాలి
- హైకోర్టు ఉత్తర్వులు కచ్చితంగా అందరూ పాటించాలి



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** సంక్రాంతి సంబరాల పేరిట కోడిపందేలు,జంతుహింస జరుగకుండా నియంత్రణా చర్యలు చేపట్టాలని హైకోర్టు ఉత్తర్వులు మేరకు జిల్లాలో రెవిన్యూ, పోలీస్ యంత్రాంగం, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిదులతో కూడిన జాయింట్ యాక్షన్ కమిటీలను నియమిస్తూ జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఉత్తర్వులు జారీచేశారు. సంక్రాంతి సంబరాల పేరిట కోడిపందేలు, జూదాలు జరుగకుండా చూసేందుకు జిల్లాలో అన్ని మండలాల్లో 28సంయుక్త తనిఖీ బృందాలను ఏర్పాటుచేశారు.ఈబృందాలు గట్టినిఘా తో తనిఖీలు ముమ్మరం చేయాలన్నారు. ఈ కమిటీల్లో ఆయా మండల తహశీల్దారు,ఎస్‌హెచ్‌ఓ,ఎన్ జివో ప్రతినిధి,ఇద్దరు కానిస్టేబుల్స్, ఇద్దరు వీడియో గ్రాఫర్లతో కూడిన బృందాలను ఏర్పాటు చేశారు. కోడిపందేలు,బెట్టింగులు,జూదాలు తదితర సామాజిక దురాచారాల నియంత్రణకు ఈకమిటీలు పని చేస్తాయి.అదేవిధంగా ఈసమన్వయకమిటీలు ప్రజల్లో కోడిపందేలు నియంత్రణపై అవగాహన కల్పిస్తారు. కోడిపందేలతోపాటు ఇతర నిషిద్ధ ఆటలను ఆడటాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించరాదన్నారు. కోడిపందేలు నిషేధంపై గ్రామాల్లో టాం టాం వేయడం, మైక్ ప్రచారం, తదితర విస్తృత ప్రచారం చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.అదే విధంగా సంయుక్త తనిఖీ బృందాలు నిర్వర్తించాల్సిన విధివిధానాలను ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## జిల్లా అభివృద్ధికి
## సిఎస్ఆర్ నిధులు అందజేయాలి

- పారిశ్రామిక వేత్తలకు జిల్లా కలెక్టర్ నాగరాణి సూచన





**భీమవరం,మేజర్‌న్యూస్:**జిల్లా అభివృద్ధికి పారిశ్రామిక వేత్తలు సిఎస్ఆర్ ఫండ్స్ అందజేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు.గురువారం జిల్లా కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లాలోని వివిధ పరిశ్రమల ప్రతినిధులతో సమావేశమై సిఎస్ఆర్ ఫండ్స్‌పై సమీక్షించారు.పరిశ్రమల అధినేతలు ప్రభుత్వ నిబంధనల మేరకు జిల్లాలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టేందుకు రెండుశాతం నిధులను తప్పనిసరిగా అందజేయాల్సి ఉంటుందని తెలిపారు. ఒకటి, రెండు పరిశ్రమలు మాత్రమే ఫండ్స్ అందజేస్తున్నాయని, మిగతా పరిశ్రమలు సిఎస్ ఆర్ నిధులను అందజేయకుండా, వారు కొన్ని పనులు సొంతంగా చేసినట్లు చెప్పడం సరైనది కాదన్నారు. సిఎస్ఆర్ ఫండ్‌ను జిల్లా యంత్రాంగానికి అందజేస్తే గుర్తించిన అత్యవసర పనులకు వినియోగించడం జరుగుతుందని సూచించారు. జిల్లాలో వసతి గృహాల వసతుల మెరుగుదలకు కొన్ని పనులను చేపట్టడం జరిగిందని, మరిన్ని సౌకర్యాలు ఏర్పాటుకు నిధుల అవసరమని,అలాగే ప్రజోపయోగ పనులకు నిధులను ఖర్చు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మీ ఆర్థిక అభివృద్ధితో పాటు, పరిసరాల్లో ఉన్న ప్రజలు సంక్షేమం కూడా చూడాల్సిన బాధ్యత మీపై ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సామాజిక బాధ్యతను గుర్తురేగి మీ భాగస్వామ్యంగా సి ఎస్ ఆర్ నిధులను వెంటనే అందజేయాలని తెలిపారు. ఈసమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లాపరిశ్రమలశాఖ అధికారి యు.మంగపతి రావు, సిపిఓ శ్రీనివాసరావు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ వెంకటేశ్వర్లు, వివిధ పరిశ్రమల ప్రతినిధులు జగదీష్ మెరైన్స్, సూర్య అక్విడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, దేవి సీ ఫుడ్స్, ఆనంద ఫుడ్స్, గోదావరి మెగా ఫుడ్ పార్క్, మల్లికార్జున కెమికల్స్, ఖాదర్ ఎక్స్పోర్ట్స్, తదితరులు పాల్గొన్నారు.

## పిఎం సూర్యఘర్‌పై ప్రజలలో
## విస్తృత ప్రచారం చేయాలి : జేసి



**భీమవరం,మేజర్‌న్యూస్:** జిల్లా జాయింట్ కలెక్టర్ టిరాహుల్ కుమార్ రెడ్డి స్థానిక మున్సిపల్ కార్యాలయంలో వెండర్స్ అపార్ట్మెంట్ అసోసియేషన్ సభ్యులు, రెసిడెన్షియల్ కాలనీ అసోసియేషన్ సభ్యులుకు, ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం అమలుపై గురువారం అవగాహన సమావేశం నిర్వహించారు. రాయితీతో మీ ఇంటిపై సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకోవాలని విద్యుత్ బిల్లులను తగ్గించుకోవాలని అన్నారు.ప్రతి ప్రభుత్వ కార్యాలయాలు, అపార్ట్మెంట్లు,జనసంచారం ఉన్న బహిరంగ ప్రదేశాలలో కరపత్రాలను బ్యానర్లను, డిస్ప్లే చేసి అవగాహన కల్పించాలని విద్యుత్ శాఖ అధికారులు

- తరువాయి 2లో..

## ప్రభుత్వ ఖజానాను లూటీ చేసిన వైసిపి ప్రభుత్వం

- రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన జగన్ : ఎంపీ పుట్టా మహేష్ ధ్వజం





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం రాష్ట్ర ఖజానాను లూటీ చేసిందని, ఐదేళ్ళ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని ఎంపి పుట్టా మహేష్ కుమార్ ఆరోపించారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి వైద్య ఖర్చుల నిమిత్తం 32 మంది లబ్ధిదారులకు మంజూరు చేసిన రూ.63 లక్షల చెక్కులను ఏలూరు క్యాంపు కార్యాలయంలో ఎంపీ మహేష్ కుమార్ గురువారం పంపిణీ చేశారు. అనంతరం ఎంపీ మహేష్ కుమార్‌మీడియా సమావేశంలో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్‌పై ధ్వజమెత్తారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధుల దుర్వినియోగానికి పాల్పడిందని ఎంపీ ఆరోపించారు. ఫలితంగా రాష్ట్రంలో నిధుల లేమి కారణంగాఅభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుకు అవరోధంగా మారిందని తెలిపారు.ఏలూరు పార్లమెంటు నియోజక వర్గం అభివృద్ధికి ఒక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని ఎంపీ వివరించారు. అలాగే స్మార్ట్ ఇండస్ట్రియల్ పార్కులు వస్తున్నాయని, ప్రభుత్వ భూములతో పనిలేకుండా ప్రైవేట్ భూములను పారిశ్రామిక వేత్తలే కొనుగోలు చేసి రూ.50 లక్షల నుంచి రూ.కోటి వరకు చిన్నతరహా పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చేవారిని తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ఎంపీ పేర్కొన్నారు. ఏలూరులో ఎక్కడ గాని పెద్దపెద్ద పరిశ్రమలు లేవని,ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గాన్ని పారిశ్రామిక వాడగా తీర్చిదిద్దే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు ఎంపీ తెలిపారు. పొగాకు రైతులకి సంబంధించి జీఎస్టీ 29శాతం నుంచి 34శాతానికి పెంచేందుకు కేంద్రం ఆలోచన చేస్తుందని, జీఎస్టీ పెంచవద్దని ఇటీవల కేంద్ర మంత్రి కి విజ్ఞప్తి చేసినట్లు ఎంపీ తెలిపారు.

- తరువాయి 2లో..

# వినియోగదారులకు బిఎస్ఎన్ఎల్ మెరుగైన సేవలందించాలి

**– టెలికం సలహా కమిటీ సమావేశంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్**

ఏలూరు,మేజర్ న్యూస్ : బిఎస్ఎన్ఎల్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అధికారులకు సూచించారు. జీ.ఎన్.టీ రోడ్ లో గల బీఎస్ఎన్ఎల్ భవన్‌లో గురువారం జరిగిన టెలికం సలహా కమిటీ సమావేశానికి ఎంపీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పశ్చిమగోదావరి జిల్లా పరిధిలో బీఎస్ఎన్ఎల్ అందిస్తున్న సేవలను జనరల్ మేనేజర్ శ్రీను వివరించారు. అనంతరం పార్లమెంట్ పరిధిలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న బిఎస్ఎన్ఎల్ టవర్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలవరం నియోజకవర్గంలో కొత్త టవర్ల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని ఎంపీ అధికారులకు సూచించారు. సిబ్బంది కొరత వల్ల కొన్నిచోట్ల ఇబ్బందులు ఉన్నాయని బిఎస్ఎన్ఎల్ జనరల్ మేనేజర్ శ్రీను ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. ఉద్యోగుల ఖాళీల వివరాలు, ఇతరత్రా సమస్యలు తనకు నివేదిక రూపంలో అందిస్తే కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. కొత్త టవర్ల



ఏర్పాటుకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా సలహా కమిటీ సభ్యుల సహకారం తీసుకోవాలని సూచించారు. అనంతరం బిఎస్ఎన్ఎల్ అధికారులు, కమిటీ సభ్యులు ఎంపీ మహేష్ కుమార్ కు పుష్పగుచ్చాలు అందజేసి, శాలువాలు కప్పి సన్మానించారు.

## తిరుపతిలో 6గురు భక్తులు చనిపోవడం చాలా బాధాకరం

**ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు వెల్లడి**



ఏలూరు, మేజర్ న్యూస్: వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా దర్శనం టికెట్ల టోకెన్లు జారీలో తోపులాటలు జరిగి 6 గురు భక్తులు చనిపోవడం చాలా బాధాకరమని, ఇటువంటి సంఘటనలు భవిష్యత్తులో జరగకుండా గట్టి జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ ఏలూరు నియోజకవర్గ జనసేన ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు కోరారు. ఈ సందర్భంగా చనిపోయిన మృతుల కుటుంబానికి మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని అన్నారు.. తిరుపతి సంఘటనపై ఆయన స్పందిస్తూ వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా తొలి రెండు రోజుల్లోనే భక్తులు స్వామి వారిని దర్శనం చేసుకుని వైకుంఠ ద్వార ప్రవేశం చేయాలని, ఆత్రుతపడడం సహజంగా జరుగుతుందని, అయితే అందుకు తగిన విధంగా అధికారులు ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాల్సి ఉంటుందని అన్నారు. ముఖ్యంగా ఆన్లైన్ విధానంలో ముందస్తు రిజర్వేషన్ ద్వారా ఎన్ని టోకెన్ విధానాలు అమలు చేసినప్పటికీ, నేరుగా కంపార్ట్మెంట్లలో కూర్చుని ఎటువంటి టోకెన్ లేకుండా స్వామివారి దర్శనానికి అనుమతించే విధానం చాలా సత్ఫలితాలను ఇచ్చిందని ఆయన వివరించారు. ఈ విధానాన్ని ఇప్పుడు పాటించకుండా పూర్తిగా టోకెన్ విధానం అమల్లోకి తీసుకువచ్చి, టోకెన్లు కలిగిన భక్తులు మాత్రమే తిరుమలకు రావాలని టీటీడీ ప్రకటించడంతోనే అసలు సమస్య మొదలైందన్నారు. టిటీడీలో అందరు సమన్వయంగా ముందుకు వెళితేనే ఇటువంటి సంఘటనలు జరగకుండా అడ్డుకట్ట వేయవచ్చని రెడ్డి అప్పలనాయుడు అభిప్రాయపడ్డారు.

## విద్యార్థులు కంప్యూటర్ విద్యపై ప్రావీణ్యత సాధించాలి

**ఎమ్మెల్యే బడేటి చంటి**



ఏలూరు, మేజర్ న్యూస్ :సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత పెంపొందించుకుని విద్యార్థులంతా కంప్యూటర్ విద్యపై పూర్తిస్థాయిలో ప్రావీణ్యత సాధించాలని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి సూచించారు. ఏలూరు అగ్రహారంలోని కస్తూరిబా నగరపాలక బాలికోన్నత పాఠశాలలో ఐడిబిఐ బ్యాంక్ సౌజన్యంతో సమకూర్చిన 11 కంప్యూటర్లతో నూతనంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను గురువారం ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ప్రారంభించారు. తొలుత ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే చంటికి ఆత్మీయ స్వాగతం లభించింది. అనంతరం కంప్యూటర్ ల్యాబ్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఆయన,,, ఒక కంప్యూటర్‌కు స్విచ్ఛాన్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ నేటి ఆధునిక కాలానికి తగ్గట్టుగా విద్యార్థులంతా సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ ల్యాబ్ ద్వారా విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ అందించేందుకు కార్పొరేషన్ ద్వారా అవుట్ సోర్సింగ్ విధానంలో ఒక ఉపాధ్యాయుడ్ని కూడా నియమిస్తామని హామీ ఇచ్చారు. అలాగే విద్యార్థుల్లోని పరిజ్ఞానాసక్తికి మరింత పదును పెట్టేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధకనపరచాలని ఎమ్మెల్యే చంటి సూచించారు. ఈ కార్యక్రమంలో కో – ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, టిడిపి నగరాధ్యక్షులు పెద్దిబోయిన శివప్రసాద్, నాయకులు ఆర్నేపల్లి తిరుపతి, చోడే బాలు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి. సునీత, ఐడిబిఐ బ్రాంచ్ మేనేజర్ వి. శ్రీనివాసరావు, బ్యాంక్ రీజనల్ ఇంచార్జ్ మనీష్ రాజు, మేనేజర్ అనీల్ కుమార్, బ్యాంక్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా దేవదేవుని గిరిప్రదక్షిణ







ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: పవిత్ర పుణ్యక్షేత్రమైన చిన్న వెంకన్న ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ముందు రోజు గురువారం మధ్యాహ్నం నాలుగు గంటలకు గిరి ప్రదక్షణ అంగరంగ వైభవముగా చిత్రవి చిత్ర వేషాలతో నిర్వహించారు.తొలిత ఆలయంలో ఉభయదేవేర్లను ప్రత్యేక వాహనంపై ఉంచి పూజలు చేసి హారతులు ఇచ్చారు.అనంతరం ఆలయ తొలి మెట్టు వద్ద విశేష సుగంధ భరిత పుష్పమాలికలతో అలంకరించిన వాహనంపై స్వామి అమ్మవార్లను ఉంచి అర్చకులు పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ ఫౌండర్ ట్రస్ట్ నివృతరావు ఆలయ ఈవో వేంద్ర త్రినాధరావు టెంకాయలు కొట్టి జెండా ఊపి ప్రచార రథాన్ని ప్రారంభించారు. స్వామివారి ముందు భాగములో గజలక్ష్మి, అశ్వము, గోమాతలు, కేరళ నృత్యాలు,మేళ తాళాలు, చిత్రవిచిత్ర వేషాలతో గోవింద స్వాములు గోవింద నామాలతో గిరిప్రదక్షిణ అత్యంత వైభవముగా నిర్వహించారు.మార్గము మధ్యలో ఉచిత మంచినీరు, పండ్లు, బిస్కెట్ ప్యాకెట్లు,దేవస్థానం వారు ఏర్పాటు చేశారు. భక్తులకు ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా దేవస్థానం సిబ్బంది పర్యవేక్షించారు. 5వేలది మంది భక్తులు గిరి ప్రదక్షిణలో పాల్గొని స్వామి వారి నిజరూప దర్శనం చేసుకున్నారు.

## పిఎం సూర్యఘర్‌పై ప్రజలలో విస్తృత ప్రచారం చేయాలి : జేసి

మొదటిపేజి తరువాయి

ఆదేశించారు. ముఖ్యంగా ప్రచారం మాధ్యమాల్లో సోషల్ మీడియా ద్వారా ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు. ఈ పథకం ద్వారా ప్రజలకు తక్కువ ఖర్చుతో విద్యుత్ వినియోగం జరుగుతుందని తెలపాలన్నారు. ఇటీవల కొందరు సోలార్ విద్యుత్ ఏర్పాటు చేస్తామని గృహ యజమానుల దగ్గర డబ్బులు తీసుకుని మోసం చేస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండి విద్యుత్ శాఖ సిబ్బందిని మాత్రమే సంప్రదించాలని సూచించారు. పీఎం సూర్య గర్‌కు సంబంధించి విద్యుత్ శాఖ కార్యాలయాల్లో కంట్రోల్ రూము ఏర్పాటు చేసి రిజిస్ట్రేషన్, సమాచారం కోసం వెండర్స్ సమాచారం కొరకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని సూచించారు. కంట్రోల్ రూమ్‌కి వచ్చిన ప్రతి కాల్ నీ రికార్డ్ చేసి రిజిస్టర్లో నమోదు చేయాలని అన్నారు. అనంతరం మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో వివిధ వెండర్స్ ఏర్పాటు చేసిన సోలార్ పరికరాలను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈఅవగాహన సదస్సులో మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి, విద్యుత్‌శాఖ ఎస్ఈ రఘునాధబాబు,ఈఈ లు వెంకటేశ్వరరావు, నరసింహమూర్తి, మధు కుమార్, ఏడి ఇలు, ఏఈలు, ప్యానల్ సప్లయర్స్,అపార్ట్మెంట్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఖజానాను లూటీ చేసిన వైసిపి ప్రభుత్వం

మొదటిపేజి తరువాయి

జీఎస్టీ పెంచితే పొగాకు రైతులు ఆర్థికంగా నష్టపోయే అవకాశం ఉన్నందున తలవంతు ప్రయత్నిస్తున్నట్లు ఎంపీ చెప్పారు. ఈ విషయంపై ప్రధాని నరేంద్ర మోడీని కలిసి విజ్ఞప్తి చేయనున్నట్లు తెలిపారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఎలాంటి సమస్యలు ఉన్న దృష్టికి తీసుకురావాలని, వాటిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానని ఎంపీ మహేష్ కుమార్ పేర్కొన్నారు.

## జిల్లా కలెక్టర్‌కు శ్రీ మావుళ్ళమ్మ జాతర ఆహ్వాన పత్రిక అంజేత



భీమవరం,మేజర్‌న్యూస్ : జిల్లా కలెక్టరేట్లో జిల్లాకలెక్టర్ చదలవాడ నాగరాణిని గురువారం శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి ఉత్సవ కమిటీ కార్యవర్గం కలసి శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారు 61వ వార్షికోత్సవము ఆహ్వాన పత్రమును అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఎక్కడా లేని విధంగా భీమవరం పట్టణం నడిబొడ్డున నెల రోజులు పాటు శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు ఈనెల 13 నుండి ఫిబ్రవరి నెల 14 వరకు నిర్వహించనున్న నేపథ్యంలో అమ్మవారి ఆలయం దర్శనానికి స్థానిక భక్తులు కాకుండా, సుదీర్ఘ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు రావడం జరుగుతుందన్నారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఏటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులతో కలిసి సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి ఉత్సవ కమిటీ కార్యవర్గం సభ్యులకు సూచించారు. ఆహ్వాన పత్రం అందజేసిన సందర్భంలో శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి ఉత్సవ కమిటీ కార్యవర్గం అధ్యక్షులు రామాయణం గోవింద రావు, ఉపాధ్యక్షులు కొప్పుల సత్యనారాయణ (సత్తిబాబు), కార్యదర్శులు కొప్పుల రంగారావు, రామాయణం సత్యనారాయణ, నరహరిశెట్టి సూర్యనారాయణ,రామాయణం శ్రీనివాసరావు, ఆకుల సోమేశ్వరరావు, కొప్పుల రాంబాబు, మానే భాస్కరరావు, మానే తేజ సురేష్, కోశాధికారి రామాయణం సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# బీఎల్ఓలకు గౌరవ వేతనం విడుదలపై హర్షం



**పెనుమంట్ర,మేజర్‌న్యూస్ :** పశ్చిమగోదావరి జిల్లాలో పనిచేస్తున్న సుమారు 650 మంది బీఎల్ఓలకు 2021 సంవత్సరం నుండి రావలసిన గౌరవవేతనం ఏడు నియోజకవర్గాల తాహసిల్దార్ లకు సుమారు 1 కోటి 85 లక్షలు విడుదల చేసిన జిల్లా కలెక్టర్ నాగరాణికి జిల్లా అధికారులకు పశ్చిమగోదావరి జిల్లాగ్రామ రెవిన్యూ అధికారుల సంఘం జిల్లా, రాష్ట్ర అధ్యక్షులు. భూపతిరాజు రవీంద్ర రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాల లక్ష్మీ నారాయణ, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు గుమ్మల జకరయ్య, జిల్లా కోశాధికారి చిట్టిబాబు, జిల్లాలో పనిచేసిన గ్రామ రెవిన్యూ అధికారులు అందరూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా,రాష్ట్ర అధ్యక్షులు రవీంద్ర రాజు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో బిఎల్ఓ సమస్య కూటమి ప్రభుత్వం దృష్టికి రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం. తీసుకువెళ్లగా రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వెంటనే సానుకూలంగా స్పందించి రాష్ట్ర వ్యాప్త ంగా పనిచేస్తున్న బిఎల్ఓ లకు సుమారు 58 కోట్లు రూపాయలు ఆర్థికశాఖ ఆమోదం తెలుపుతూ నిధులు విడుదల చేయడం జరిగింది. ఈ నిధులు విడుదల చేయడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి,ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కి,రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వారికి రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం. కృతజ్ఞతలు తెలియజేశారు. పశ్చిమ గోదావరి జిల్లాలో 7,నియోజకవర్గ హెడ్ క్వార్టర్ తహసిల్దార్లు బిఎల్ఓల అకౌంటులకు నిధులు జమ చేయాలని కోరడం జరిగింది. అలాగే గత జనరల్ ఎలక్షన్ ఫండ్ నుంచి జిల్లాలో పనిచేస్తున్న బిఎల్ఓలకు, జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా నిధులు మంజూ రు చేయడం జరిగింది. ఆనిధులు కూడా వెంటనే బిఎ ల్ఓలకు అందజేయాలని జిల్లా,రాష్ట్ర అధ్యక్షులు. భూపతిరాజు రవీంద్ర రాజు కోరారు.

## హమాలీల కూలి ఒప్పందాన్ని తక్షణమే అమలు చేయాలి



**భీమడోలు,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ హమాలీలతో కూలీ పెంచుతూ చేసుకున్న ఒప్పందాన్ని అమలు చేయాలని,తక్షణమే జిఓ రూపంలో విడుదల చేయాలని,పాతూరు పౌర సరఫరాల సంస్థ హమాలీల యూనియన్ గౌరవాధ్యక్షులు, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్. లింగరాజు కోరారు. గోదాముల వద్ద గురువారం యూనియన్ సమావేశాన్ని నిర్వహించారు. కె.రాంబాబు సమావేశానికి అధ్యక్షత వహించారు. సిఐటియు పతాకాన్ని ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న లింగరాజు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రెండు సంవత్సరాలకు ఒక పర్యాయం గోదాముల వద్ద పనిచేసే హమాలీల కూలీలను పెంచుతూ నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. నూతన ప్రభుత్వంలో ఆ శాఖ మంత్రిగా పనిచేస్తున్న నాదెండ్ల మనోహర్ హమాలీల కూలీలు పెంచుతూ నిర్ణయం తీసుకున్నప్పటికీ,ఇంతవరకు. సంబంధిత జీవోను విడుదల చేయలేదని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఈ విషయాన్ని అసలు పట్టించుకోలేదని విమర్శించారు. కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు కె.వెంకటేశ్వరరావు ,హమాలీల యూనియన్ జిల్లా కార్యదర్శి దుర్గారావు పాల్గొన్నారు.

– పాతూరు గోదాముల హమాలీల నూతన కార్యవర్గం – పౌరసరఫరాల సంస్థ పాతూరు గోదాముల హమాలీల యూనియన్ నూతన అధ్యక్షులుగా ఎర్రబోలు శ్రీనివాసరావు ఎంపికయ్యారు, ఉపాధ్యక్షులుగా బొడ్డుపల్లి అప్పలనాయుడు,కార్యదర్శిగా కోన వెంకటేశ్వరరావు, మేస్త్రిగా కె.త్రినాధ సోమేశ్వరరావు ఎంపికయ్యారు. పలువురు నూతన కార్యవర్గాన్ని అభినందించారు.

## వడలిలో పంట నమోదు ప్రక్రియ పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి



**పెనుగొండ,మేజర్ న్యూస్:** జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వరరావు పెనుగొండ మండలం వడలి గ్రామంలో పర్యటించి ఈ పంట నమోదు ప్రక్రియను పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ వరిలో పాటించవలసిన ఎరువుల యాజమాన్య పద్ధతులను వివరించడం జరిగింది.

రైతులందరూ దమ్ములో 100 కేజీల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ మరియు 30 కేజీల యూరియా కలిపి వేయడం వలన గత పంట మోడులు కుళ్ళి దానితో పాటు భూమి సారవంతంగా తయారవు తుందని తెలియజేశారు. అదేవిధంగా పొటాష్ ఎరువును మూడు దఫాలుగా వాడడం వలన పురుగులు,తెగుళ్ల బారి నుండి పంటను రక్షించుకోవచ్చు అని అన్నారు. పంటల భీమా పథకం ప్రతి ఒక్క రైతు జనవరి 15 లోపు ప్రీమియం చెల్లించి నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి.స్పందన, గ్రామ వ్యవసాయ సహాయకులు వై.వర్మ, రైతులు పాల్గొన్నారు.

# సాంప్రదాయ వస్త్రధారణ విశిష్టతపై అవగాహన





**కైకలూరు,మేజర్‌న్యూస్:** స్థానిక వై.వి.ఎన్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కల్చరల్ క్లబ్ ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ సంయుక్త ఆధ్వర్యంలో మూడు రోజులపాటు సంక్రాంతి సంబరాలు నిర్వహించి నట్లు కళాశాల కల్చరల్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. హరిప్రసాద్ తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ వై శ్రీలత అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు రంగోలి, ఫుడ్ ఫెస్టివల్, భోగిమంటలు, సాంప్రదాయ వస్త్రధారణలో విద్యార్థులు పాల్గొన్నారు. అంతేకాకుండా సంక్రాంతి ప్రాముఖ్యత దాని ఆవశ్యకతలు అనేక అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలైన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రధానం చేసినారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ వై శ్రీలత మాట్లాడుతూ సంక్రాంతి పండుగ తెలుగు వారికి ఎంతో ఆనందదాయకమని పండుగని, మానవ సంబంధాలను పెంపొందించడంలో ఈ పండుగ విశిష్టతని తెలియజేసినారు. అనంతరం ఎం హరి ప్రసాద్ మాట్లాడుతూ ఎంతో ఉత్సాహ భరితంగా విద్యార్థిని విద్యార్థులు పోటీలు పాల్గొన్న వారిని అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థిని విద్యార్థులు,సాంప్రదాయ వస్త్రధారణ విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు. వై జ్ఞాన ప్రసూనాంబ ఉదయ ప్రకాష్ విద్యార్థులను అభినందించారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో బేటీ సమ్మాన్ కార్యక్రమం



**చింతలపూడి,మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా గురువారం బేటీ సమ్మాన్ కార్యక్రమం నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు .టి.సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. స్త్రీలను గౌరవించి, సన్మానించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ కమిషనర్ పావని,స్థానిక సి.ఐ రవీంద్రనాయక్ ఇతర రక్షణ సిబ్బంది విద్యార్థులకు మద్దతునిస్తూ ర్యాలీకి సహకరించారు. స్త్రీలు గౌరవించబడిన చోట దేవతలు పూజింపబడతారని, సృష్టికి మూలమైన స్త్రీని ప్రతి ఒక్కరు గౌరవించాలని, అనాదిగా ఎందరో స్త్రీమూర్తులు తమ శక్తిని నిరూపించుకుంటూ స్త్రీ అబల కాదు సబల అని రుజువు చేశారని, స్త్రీ సాధికారత దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని నినాదిస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ ఉదయభాస్కర్, కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు శ్రీ.టి.సురేష, ఏ.ఓ.రవీంద్ర,డీన్ మధుబాబు ఇన్చార్జెస్,టీచర్స్, విద్యార్థినీ విద్యార్థులు వారి మాతృమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ రీ సర్వే గ్రామంగా పొదలాడ ఎంపిక



**ఇరగవరంమేజర్‌న్యూస్ :** మండలంలో ఉత్తమ రీ సర్వే గ్రామంగా పొదలాడ గ్రామం ఎంపికైనట్లు తహసీల్దార్ ఎం.సుంద రాజు చెప్పారు. గురువారం మండలంలోని పొదలాడలో ఏర్పాటు చేసిన రిసర్వే ప్రాజెక్ట్ కార్యక్రమంలో అయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 20వ తేదీన రైతులకు ప్రధాన సమస్యలపై చర్చించి పరిష్కరానికి చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. భూపరిమాణంలో మార్పులు, ఆన్లైన్లో ఉన్న భూమికి ఫిల్డులో ఉన్న భూమి వ్యత్యాసం లో పొరపాట్లు రైతులు అంగీకారతో సరిచేస్తామని తెలిపారు పాస్ పుస్తకాలు, తదితర సమస్యలపై చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు 14 గ్రామాలలో ఈ సర్వేలు నిర్వహించడం జరిగిందన్నారు 6 గ్రామాల్లో విడతలవారీగా రిసర్వే నిర్వహించనున్నట్లు చెప్పారు. అనంతరం బ్యానర్లు ద్వారా గ్రామాల్లో ర్యాలీ నిర్వహించి రైతులకు అవగాహన అల్పించినట్లు చెప్పారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెచ్చేటి,స్వామిచంద్ర రిసర్వే డిప్యూటీ తహసీల్దార్ వి. పోతురాజు, మండల సర్వేయర్ ప్రియాంక, గ్రామ సర్వేయర్ అక్షయ్, వి. ఆర్. ఓ శాంతకుమారి, టీ.డి. పి నాయకులు పాలా ధనసంపదరావు, దొంగ లక్ష్మణరావు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## 15లోగా ఇ-పంట నమోదు చేసుకోవాలి



**భీమడోలు,మేజర్‌న్యూస్:** ఇ- పంట నమోదు గడువు ప్రభుత్వం జనవరి 15వ తేదీ వరకు పెంచిన నేపథ్యంలో అర్హులుగా ఉండి, ఇంతవరకూ పథకంలో నమోదు కాని రైతులు సౌకర్యాన్ని వినియోగించుకోవాలని భీమడోలు సబ్ డివిజన్ వ్యవసాయశాఖ ఉపసంచాలకులు రాజకుమారి కోరారు. భీమడోలు దీనిపై సబ్ డివిజన్ పరిధిలోని నాలుగు మండలాలకు చెందిన వ్యవసాయ అధికారులు , గ్రామ సచివాలయ వ్యవసాయ సహాయకులతో గురువారం భీమడోలు సహాయ సంచాలకులు సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ఇకెవైసి చేయించుకోవాలని సూచించారు. ఏదైనాదీనితో పాటు రైతులు నిర్ణీత ప్రీమియం మొత్తాలు చెల్లించి. పంటల బీమా కార్యక్రమాల్ని అమలు చేయాలని కోరారు. దీనితో పాటు ఎరువుల వాడకం- సమన్వయం గురించి వివరించారు వివిధ ప్రభుత్వ పథకాలు ప్రయోజనాల గురించి తెలియజేశారు.

# ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా పేదల జీవనోపాధికి కృషి చేయాలి





## – ఫీల్డ్ అసిస్టెంట్లకు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశం

**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఉపాధి కూలీలకు రోజువారి వేతనం 300 రూపాయలు అందే విధంగా ఏలూరు జిల్లాలో పనులు చేపట్టే విధంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు కృషి చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అన్నారు. గురువారం స్థానిక క్రాంతి కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి ఎంజి ఎన్ఆర్ఇజిఎస్ గ్రామీణ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి హామీ పథకం నిర్వహణపై శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్. కె.వెట్రిసెల్వి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో చేపడుతున్న పనులు కోరిన వారందరికీ పని కల్పించాలని తెలిపారు. ప్రతి ఒక్కరికి రోజువారి వేతనం 300 రూపాయలు పొందే విధంగా ప్రణాళిక ప్రకారం పనులు కేటాయించుకోవాలని తెలిపారు. ఈశిక్షణ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ల కు సంబంధించిన సమాచారానికి పూర్తిస్థాయిలో అందించడానికి రాష్ట్ర స్థాయి నుంచి వచ్చిన ప్రముఖులు ఉపాధి హామీ పథకం పై స్పష్టమైన అవగాహన కల్పిస్తారని అన్నారు. మన జిల్లా ఉపాధి హామీ పథకం వేతనాల చెల్లింపులో తక్కువ సొమ్ము పొందుతున్న వారి సంఖ్య ఎక్కువగా ఉన్నందున పథకం ముఖ్యమైన మార్గదర్శకాలను పనులు చేపట్టే విధానాలు తదితర అంశాలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ ఫీల్డ్ అసిస్టెంట్ లకు సూచించారు. శిక్షణా కార్యక్రమంలో ఈజీఎస్ పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి డైరెక్టర్ వైవి షణ్ముఖ కుమార్,ఎడిషనల్ కమిషనర్ పంచాయతీరాజ్ మల్లెల శివప్రసాద్, ఏలూరు ప్రాజెక్టుఎం డైరెక్టర్‌డ్వామా కె.వెంకట సుబ్బారావు, జడ్పీ సీఈవో సుబ్బారావు,డిఆర్డిఏ పిడి డాక్టర్ విజయ రాజు,డిపిఓ కె.అనురాధ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్లు ఏ పురుషోత్తమరావు డి దామోదర్ రావు పి శ్రీదేవి, జిల్లాలోని ఎంజి ఎన్ఆర్ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# నక్కా నరేష్ కుమార్‌కి గౌరవ డాక్టరేట్

## – వెన్నెల గద్దర్‌చే అవార్డు ప్రదానం




**పెనుమంట్ర,మేజర్‌న్యూస్ :** మదర్ థెరిస్సా హెల్పింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, నక్కా నరేష్ కుమార్ కి నూతన సంవత్సర సెలబ్రేషన్స్ సందర్భముగా గుడ్ సమరియన్ థియోలాజికల్ సెమినారి ఇంటర్నే షనల్ ఇంచార్జ్, మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి గన్నవరం లో ఫౌండర్ అండ్ డైరెక్టర్ కె.చక్రవర్తి సారధ్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్ పర్సన్ డాక్టర్ వెన్నెల గద్దర్ నక్కా నరేష్ కుమార్ కు హ్యుమానిటీస్, గ్లోబల్ శాంతి లో డాక్టరేట్, ట్రాన్స్ఫర్మేషన్ లీడర్షిప్ డిగ్రీ లో పట్టాను అందజేశారు. మదర్ థెరిస్సా హెల్పింగ్ అసోసియేషన్, ఉపాధ్యక్షుడిగా ఎన్నో విలువైన సేవలను సంస్థ ద్వారా చేస్తున్నందుకు మనం ఫౌండేషన్ సంస్థ అధినేత కె. చక్రవర్తి గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు. నక్కా నరేష్ కుమార్ కు గౌరవ డాక్టరేట్ అవార్డు రావడం పట్ల మదర్ థెరిస్సా హెల్పింగ్ అసోసియేషన్ అధ్యక్షులు డా.కర్రి మురళి శ్రీనివాస్ రెడ్డి, వ్యవస్థాపకులు జాతీయ, అంతర్జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ సాక రాజు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. సబితి నందన కుమార్,సంధి జాన్సన్, పెదపాటి సురేష్ బాబు, సాక రవి,పమ్మి చంద్రరావు, పమ్మి ఏసు, పమ్మి రాజు, నెల్లి శ్రీనివాస్ మరికొంతమంది అభిమానులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.

# మొగల్తూరు మండలంలో వైసీపీ నుండి జనసేనలోకి చేరికలు



**మొగల్తూరు,మేజర్ న్యూస్ :** మండలంలోని ముత్యాలపల్లి, దారతిప్ప గ్రామాల్లో వైసీపీ నుండి జనసేన పార్టీలో 50 మంది కార్యకర్తలు గురువారం స్థానిక ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, సమక్షంలో చేరారు. ఈసం దర్భంగా దారతిప్ప గ్రామంలో ప్ర ముఖ ఆక్వా రైతు సరిపల్లి సుబ్బరాజు 45 మంది, ముత్యా లపల్లిలో చెన్నూరి శివాజీ నాయకత్వంలో ఐదుగురు జనసేన పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే నాయకర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో పాటు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృ దికి చేస్తున్న కృషిని గుర్తించి వైసీపీ నుండి జనసేనలో చేరినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకిరామ్, కొల్లాటీ గోపికృష్ణ, నిప్పులేటి తారక రామారావు, వలవల నాని, ఆకన చంద్రశేఖర్ ,బందెల రవీంద్ర, మైల వసంత రావు, గుబ్బల మరాజు, లాక్కు బాబీ, ముక్కు పుల్లయ్య,వాటాల దుర్గరాజు,మైలాబతుల రాంబాబు,ముక్కు గిరి,వాటాలకృష్ణ మూర్తి,కత్తుల యుగంధర్ పాల్గొన్నారు.

# తిరుపతి దేవస్థానం దుర్ఘటనకు బాధ్యత ఎవరిది?



**ఏలూరు,మేజర్‌న్యూస్:** వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం క్యూలైన్ల తొక్కిసలాటలో 6మృతి చెందడం,40 మంది గాయపడ్డారని 28 మందిని రుయా ఆసుపత్రికి తరలించారని 12 మందిని స్విమ్స్ ఆస్పత్రికి తరలించారని, ఒక్కసారిగా జరిగిన తోపులా టలో కాళ్ళ కింద నలిగిపోయి మృతి చెందిన భక్తుల దుర్ఘటనకు ఎవరు బాధ్యత వహిస్తారని నేషనల్ దళిత జేఏసీ చైర్మన్ పెరికె వరప్రసాదరావు ప్రశ్నించారు.

రుయా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 28 మందిలో నలుగురు మృతి చెందారని సిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న 12 మందిలో ఇద్దరు మృతి చెందారని, మృతి చెందిన ఆరుగురిలో ఐదు మంది మహిళలు ఉండగా ఒకరు మాత్రమే పురుషుడు ఇరువురిని మాత్రమే గుర్తించడం జరిగిందని అక్కడ జిల్లా కలెక్టర్ చెప్పడం బాధ్యతారాహిత్యం అన్నారు. టిటిడి క్యూలైన తొక్కిసలాట ఘటనపై సమగ్ర విచారణ జరపాలని, కారకులను కఠినంగా శిక్షించాలని, దీనికి టిటిడి పాలకమండలి బాధ్యత వహించాలని, మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యంతో పాటు 25 లక్షల రూపాయలు నష్ట పరిహారం అందించాలని పెరికె వరప్రసాదరావు డిమాండ్ చేశారు. భక్తులకు భోజనం, మంచినీరు, మరుగుదొడ్లువంటికనీస సౌకర్యాలు కల్పించడం లో టిటిడి పాలక మండలి పూర్తిగా విఫలం అయిందన్నారు.

# మొదటిరోజు వ్యాసరచన పోటీలు విజయవంతం : పిడిఎస్‌యు



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో ఈరోజు రెండు రోజులు పాటు నిర్వహించనున్న వ్యాసరచన పోటీలు మొదటి రోజు స్థానిక ఎస్. పి.డి.బి.టి కళాశాలలో ఉదయం 11:30 మొదలయ్యి 12:30 వరకు జరిగాయి. 23 మంది విద్యార్థులు ఈ వ్యాసరచన పోటీల్లో పాల్గొన్నారు. వ్యాసరచన పోటీలకు అబ్జర్వర్‌గా కళాశాల తెలుగు లెక్చరర్ టి.ప్రేమ్ కుమార్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు కాకి నాని మాట్లాడుతూ సంక్రాంతి ప్రాముఖ్యత తెలుసు కోకుండా నేటి విద్యార్థులు,యువత తప్పుద్రోవ పట్టి వాళ్ళ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని నాని తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉదయం 11:30 గంటలకి వ్యాసరచన పోటీలు జరుగుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్. యు నగర అధ్యక్ష కార్యదర్శులు యం.యశ్వంత్. ఎస్ సునీల్ కుమార్. వై.శాంతి కిరణ్,బి. చందన్. కాలేజ్ కమిటీ విద్యార్థులు ఎస్. లీలా కుమారి.పి.కీర్తన తదితరులు పాల్గొన్నారు.

# వైయస్ పాలెంలో సంక్రాంతి సంబరాలు





**నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్:** మండలంలోని వైయస్ పాలెం పంచాయతీలో జిల్లా పరిషత్ పాఠశాల నందు గురువారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాసిల్దార్ రాజరాజేశ్వరి హాజరై మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా దేశవ్యాప్తంగా తెలుగువారు సంబరాలు జరుపుకుంటారని, సంస్కృతి సంప్రదాయాన్ని కాపాడేందుకు అందరూ కృషి చేయాలి అన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభకు సర్పంచ్ నాగముత్యమాంబ అధ్యక్షత వహించారు. గంగిరెద్దులు, ముగ్గుల పోటీలు, భోగి మంటలు తదితర సంక్రాంతిని తలపించే కార్యక్రమాలను ఈ గ్రామంలో ముందుగానే నిర్వహించారు. ముగ్గుల పోటీ ల ప్రథమ, ద్వితీయ,బహుమతులు తాసిల్దార్, సర్పంచ్, వైయస్ బాబులు చేతుల మీదుగా అందజేశారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్ పాలపర్తి శ్రీనివాస్, వాసు, హరి,సెక్రటరీ రఘురాం తదితరులు పాల్గొన్నారు.

# 11న భీమడోలులో మెగా మెడికల్ క్యాంప్

**భీమడోలు, మేజర్‌న్యూస్ :** పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ సారధ్యంలో భీమడోలు మానస ఇంగ్లీష్ మీడియం ఆవరణ వేదికగా ఈనెల 11వ తేదీన ప్రముఖ మల్టీ స్పెషాలిటీ వైద్యశాల, ఆంధ్ర హాస్పిటల్స్ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించనున్నట్లు టిడిపి పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు తెలిపారు. దీనిలో వైద్యశాలకు చెందిన ప్రముఖ వైద్య విద్యా నిపుణులు,సూపర్ స్పెషాలిటీ వైద్యులు గుండె,జనరల్, గైనిక్, ఆర్థోపెడిక్ విభాగాలకు చెందిన వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. శిబిరంలో ఉచిత ఇసిజి సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రోగుల వ్యాధి తీవ్రత మేరకు ఉచితంగా మందులు పంపిణీ సౌకర్యం ఉందన్నారు. కార్యక్రమానికి ఏలూరు ఎంపీతో పాటు,శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జిపద్మశ్రీ పాల్గొంటారన్నారు. భీమడోలు దాని పరిసర ప్రాంత గ్రామాలకు చెందిన ప్రజలు మెగా మెడికల్ క్యాంపు సేవలను వినియోగించుకోవాలని గన్ని వీరాంజనేయులు విజ్ఞప్తి చేశారు.

# రెవిన్యూ సేవల్లో వేగం, నాణ్యత, పారదర్శకత ముఖ్యం





**– ప్రజా పిర్యాదుల వ్యవస్థ,రెవిన్యూ సదస్సుల అర్జీల పరిష్కారానికి ప్రాధాన్యత**

**– విధి నిర్వహణలో సమర్ధతచూపే తహశీల్దార్లకు ర్యాంకింగ్**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** భూముల రీసర్వేకు సంబంధించి అర్జీలను ప్రణాళికబద్ధంగా జనవరి 31వ తేదీలోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని రెవిన్యూఅధికారులను జిల్లాకలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశించారు. గురువారం స్ధానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి తో కలిసి రెవిన్యూ అధికారులతో కలెక్టర్ వెట్రిసెల్వి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాపిర్యాదుల పరిష్కారవ్యవస్థ, భూసేకరణ, రీసర్వే,నిషేధిత భూములు, కోర్టుకేసులు తదితర అంశాలపై రెవిన్యూ అధికారులతో సుదీర్ఘంగా సమీక్షించారు.ఈసందర్బంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ రెవిన్యూ అధికారులు తమ పనితీరు మెరుగు పర్చుకొని శాఖ ప్రతిష్టను పెంచేందుకు బాధ్యతాయుతంగాకృషిచేయాలన్నారు. ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్ధలాలనుగుర్తించి పంచాయితీరాజ్, ఆర్అండ్‌బి తదితర శాఖల సమన్వయంతో ఆక్రమణలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.హౌసింగ్ కాలనీలనుపరిశీలించి ఖాళీస్ధలాల వివరాలను నెలాఖరులోపు సమర్పించాలన్నారు.జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి మాట్లాడుతూ భూ రీస్వే, రెవిన్యూ సదస్సుల్లో అందిన అర్జీల పరిష్కారం, ఫీహోల్డ్అసైన్డ్ భూములు,ఎలియేషన్ కేసులు, కోర్టుకేసులు, మ్యూటేషన్స్, ఆర్ఓఆర్ అప్పీలు, రివిజన్ పిటీషన్స్ తదితర అంశాలపై సమీక్షించారు. జిల్లాలో నిర్వహించిన రెవిన్యూ సదస్సుల్లో వివిధ సమస్యల పరిష్కారం కోసం 6,453 అర్జీలురాగా వాటిలో ఇప్పటికే 3,312 అర్జీలు పరిష్కరించడం జరిగిందన్నారు.

ఉత్తమ పని తీరు కనబరిచిన వారిలో మొదటి ర్యాంక్ భీమడోలు తహశీల్దారు రమాదేవి,మొదటి ర్యాంకును సాధించగా చింతలపూడి, పెదపాడు మండల తహశీల్దార్లు ప్రమద్వార, కృష్ణజ్యోతి ద్వితీయ, తృతీయ ర్యాంకులను సాధించారు. ఈ సందర్బంగా మొదటి ర్యాంకు సాధించిన భీమడోలు తహశీల్దారు బి.రమాదేవికి బెస్ట్ ఫెర్ ఫార్ఫార్మింగ్ మెమెంటో అందించి శాలువతో కలెక్టర్ వెట్రిసెల్వి సత్కరించారు. సమావేశంలో డిఆర్ఓ వి.విశ్వేశ్వరరావు, నూజివీడు సబ్ కలెక్టర్ స్మరణ్ రాజ్, ఏలూరు, జంగారెడ్డిగూడెం ఆర్డిఓలు అచ్యుత అంబరీష్, ఎం.వి.రమణ,సర్వే ఎడి ఎస్ హెచ్ యండి అన్సారీ, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు వి.శ్రీలక్ష్మి, డిఎస్ఓ ఆర్.ఎస్.ఎస్.ఎస్. రాజు,జిల్లాలోని అన్ని మండలాల తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాధమికోన్నత పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు



**కైకలూరు,మేజర్‌న్యూస్ :** స్ధానిక మండల పరిధిలోని రామవరం ప్రాధమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జి.కిరణ్‌కుమార్, ఎస్ఎంసి ఛైర్మన్ గూట్ల మణి ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ పండుగల్లో పెద్ద పండుగగా పిలువబడే పండుగ సంక్రాంతి అని,భోగి పండుగ రోజున భోగి వేసి ఆ మంటల్లో పాత వస్తువులను మంటల్లో పడేస్తారు, దానికి నిదర్శనం మనలో ఉండే పాత ఆలోచనలు, చెడు తలుపులను వదిలి కొత్త సంవత్సరం కొత్త జీవితాన్ని ప్రారంభించాలని వివరించారు.

ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ రైతులకు పంట చేతికొచ్చిన ఆనందంలో అల్లుడు కూతుర్లను ఇంటికి పిలిచి క్రొత్త బట్టలు, పిండి వంటలతో ఎంతో సంతోషంగా జరుపుకునే పండుగఅని,పశు పక్షాదులను పూజించి ఈ మూడు రోజులు చాలా సంతోషదాయకం ఉండేవారని, డూడూ బసవన్నలు, హరిదాసులతో పల్లెటూరులు కళ కళలాడేవని, రానురానూ ఈకళలు అంతరించి పోతున్నాయి అని అన్నారు. రేపటి తరానికి సంక్రాంతి విశిష్టత తెలియజేయడం కోసం ఇలా పాఠశాలలో సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు వ్యక్తుల అరెస్ట్



భీమడోలు, మేజర్‌న్యూస్ : వివిధ జిల్లాల పరిధిలో జరిగిన దొంగతనాలలో నిందితులుగా గుర్తించిన ముగ్గరుని గురువారం అదుపులోనికి తీసుకున్నట్లు ఏలూరు డి.ఎస్.పి.శ్రావణ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వీరి నుంచి భీమడోలు, చేబ్రోలు ,నరసాపురం పోలీస్ స్టేషన్లో పరిధిలో నమోదైన ఐదు కేసులకు సంబంధించి రూ.3 లక్షల రూపాయలు విలువ గల బంగారం, వెండి వస్తువులు,నగదులనుస్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. నెల్లూరు జిల్లా గూడూరుకు చెందిన రంగనాథం కిరణ్, ఎల్లుట్ల నారాయణమ్మ, ఎల్లుట్ల వసంత కుమార్ ముఠాగా ఏర్పడి భీమడోలు,చేబ్రోలు ,నరసాపురం పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగతనాలకు పాల్పడ్డారు. దీనిపై ఎస్పీ కె.ప్రతాప శివ కిషోర్ ఆదేశాల మేరకు, ఏలూరు డి.ఎస్.పి శ్రావణ కుమార్ ఆధ్వర్యంలో భీమడోలు సిఐ యుజె. విల్సన్ పర్యవేక్షణలో భీమడోలు ఎస్సై వై.సుధాకర్,ఆయన సిబ్బంది కేసు దర్యాప్తుకు పూనుకున్నారు. ఈ మేరకు నిందితులైన ముగ్గరుని భీమడోలు బస్టాండ్ సమీపంలో అదుపులోనికి తీసుకొనిచోరీ.సొత్తును స్వాధీన పర్చుకున్నారు. ఈసందర్భంగా భీమడోలు పోలీస్ స్టేషన్లో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న డీఎస్పీ మాట్లాడుతూ, వీరిలో ఎ వన్ నిందితుడుగా పాల్గొన్న రామనాథం కిరణ్‌పై. 43 కేసులు, రెండవ ముద్దాయిగా పేర్కొన్న నారాయణమ్మపై 8 కేసులు, మూడవ ముద్దాయిగా పేర్కొన్న శ్రావణ్ కుమార్‌పై ఏడు కేసులు గతంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో నమోదయాయని తెలిపారు.దర్యాప్తులో విశేష కనపరిచిన భీమడోలు పోలీసులను డీఎస్పీ అభినందించారు.

## ముగ్గుల పోటీలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న విప్ నాయకర్



**మొగల్తూరు,మేజర్ న్యూస్ :** మొగల్తూరు ప్రతిభా స్కూల్లో గురువారం జరిగిన సంక్రాంతి ముగ్గుల పోటీలలో ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలకు సంక్రాంతి పండుగ నిలయముగా ఉంటుందని అన్నారు. చెడు వ్యసనాల వైపు వెళ్లకుండా సంప్రదాయాన్ని కాపాడేందుకు అందరూ కృషి చేయాలని నాయకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లాటి గోపికృష్ణ ,నిప్పులేటీ తారక రామారావు , లాక్కు బాబీ, ముక్కు పుల్లయ్య,వాటాల దుర్గరాజు,మైలాబతుల రాంబాబు,ముక్కు గిరి,వాటాల కృష్ణ మూర్తి,కత్తుల యుగంధర్ నియోజకవర్గ జనసేన, టిడిపి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## పెనుగొండ - పొదలాడ రహదారులకు మోక్షం

**– రూ.1 కోటితో రోడ్డు నిర్మాణాన పనులు ప్రారంభించిన పితాని వెంకట్**



**పెనుగొండ,మేజర్‌న్యూస్ :** గత ఐదేళ్లలో గుంతలను కూడా పూడిక చేయలేని అసమర్ధ ప్రభుత్వానికి ప్రజలు చరమగీతం పాడారు. ప్రజా ప్రభుత్వం కూటమి ప్రభుత్వంలో రహదారులన్నీ గుంతలను పూడ్చి కొత్త రోడ్లు నిర్మాణం చేపట్టామని మాజీ మంత్రి ,ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తనయుడు పితాని వెంకట్ అన్నారు. గురువారం ఉదయం కోటి రూపాయలతో నిర్మించే పెనుగొండ పొదలాడ రహదారి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరాలను తీర్చేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి చేసేందుకు నడుం బిగించారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నక్క శ్యామల సోని శాస్త్రి, దొమ్మేటి దేవి, వేండ్ర రాము, కౌరు శీను, వెలగల శ్రీనివాసరెడ్డి, పిల్లి చాముండి, కుడిపూడి శ్రీనివాస్, నూలి చిన్న గణేష్, షేక్ చోటు బాబు తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలను వెంటనే పరిష్కరించాలి : కమిషనర్ అంజయ్య



**నరసాపురం,మేజర్ న్యూస్ :** స్థానిక సమస్యల కోసం ప్రజల నుండి వస్తున్న వివిధ రకాల ఫిర్యాదులను సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ ఎం అంజయ్య అధికారులను ఆదేశించారు. గురువారంపట్టణం లోని పలు ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. ప్రజల నుండి అందిన అర్జీల్లో సమస్యపై చర్చించి పరిష్కార చర్యలపై అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ అర్జీ అందిన ప్రాంతాన్ని అధికారులతో కలిసి పరిశీలించి సంబంధిత వ్యక్తులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో సానిటరి ఇంస్పెక్టర్ వేంద్ర ప్రసాద్,పాత్రుడు సచివాలయ సిబంది పాల్గొన్నారు.

# భాష్యం పాఠశాలలో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

**పెనుగొండ, మేజర్ న్యూస్:** స్థానిక కంబాల వారి వీధిలో గల భాష్యం పాఠశాలలో గురువారం విద్యార్థులంతా సంక్రాంతి సంబరాలలో మునిగితేలారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపల్ వెంకట అప్పారావు మాట్లాడుతూ తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతి. ఈ పండుగ సందర్భంగా తమ చిన్నారులంతా విభిన్న వేషధారణలతో ముద్దులొలుకుతూ సందడి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు భోగిపళ్ల వేడుక, బొమ్మలకొలువు, గొబ్బెమ్మలు, ముగ్గుల పోటీలు, రకరకాల పిండి వంటల ప్రదర్శన, భోగి మంటలు, బసవన్నల విన్యాసాలు హరిదాసుల గానములతో అచ్చమైన తెలుగింటి సంప్రదా యాలతో అలరించారు. అనంతరం ఫుడ్ ఫెస్టివల్, ముగ్గుల పోటీలలో విజేతలైన వారికి బహుమతులను అందజేశారు. ప్రిన్సిపల్ వెంకట అప్పారావు మాట్లాడుతూ మనది వ్యవసాయ ఆధారిత దేశం. పంటలు చేతికందే సమయానికి వచ్చే పండుగ సంక్రాంతి అప్పుడు రైతులు పంట అమ్ముకునే సంతోషంగా ఉంటారు. విద్యార్థులతో కలిసి సంక్రాంతి పొంగలి తయారు చేయడంలోనూ, గాలి పతంగులను ఎగరవేయడంలోనూ ఆడి పాడి ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ



కార్యక్రమంలో భాగంగా భాష్యం విద్యాసంస్థల వెస్ట్ జోన్ ఇంచార్జ్ ఏ శ్రీమన్నారాయణ రెడ్డి,చాంప్స్ ఇంచార్జ్ రాణి రోజాజీ ,ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

# వనంపల్లి ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి సందడి







**పెనుమంట్ర,మేజర్‌న్యూస్:** పెనుమంట్ర మండలం వనంపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు గురువారం ఘనంగా జరుపుకున్నారు.సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను తెలుపుతూ సాంప్రదాయ బద్ధంగా తెలుగుదనం ఉట్టిపడేలా దుస్తులు ధరించి సంక్రాంతి పండుగను నిర్వహించారు.

పాఠశాల ఆవరణలో రంగు రంగుల ముగ్గులు పెట్టి అందంగా అలంకరించారు.భోగి మంటలు వేసి దాని చుట్టూ తిరుగుతూ విద్యార్థులు సందడి చేశారు.పిల్లలకు భోగిపళ్లు పోసి ఆశీర్వదించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయిని కోనాల నిర్మల సంక్రాంతి పండుగవిశిష్టతను విద్యార్థులకు వివరించారు.విద్యార్థులకు సంప్రదాయాల పట్ల అవగాహన కలిగించడానికిఇటువంటికార్యక్రమాలు దోహదపడ తాయని ఉపాధ్యా యుడు అందే కోటి బసవలింగం అన్నారు.

విద్యార్థుల హరిదాసు,శ్రీ కృష్ణుడు,గోపికల వేషధారణలు ,కోలాటం ,నత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

## ఈ సంక్రాంతికి ప్రేక్షకుల్లో రెట్టింపు ఉత్సాహాన్ని నింపేందుకు వచ్చేస్తున్న జీ తెలుగు..

## సంక్రాంతి సంబరాలకు వస్తున్నాం, కల్కి 2898 ఏడీ, సంక్రాంతి సంబరాలు ఫైర్ ఎం వైల్డ్ ఫైర్!




ఏలూరు,మేజర్‌న్యూస్ : తెలుగు పండుగలు, ప్రత్యేక సందర్భాలను వినోదభరిత కార్యక్రమాలతో మరింత ప్రత్యేకంగా మార్చే జీ తెలుగు ఈ సంక్రాంతికి మూడు ముచ్చటైన కార్యక్రమాలతో వినోదం పంచేందుకు సిద్ధమైంది. నూతన సంవత్సరాన్ని ప్రత్యేక కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభించిన జీ తెలుగు తాజాగా కాకినాడలో విక్టరీ వెంకటేష్ అతిథిగా సంక్రాంతి సంబరాలను 'సంక్రాంతి సంబరాలకి వస్తున్నాం' ఈవెంట్తో వైభవంగా నిర్వహించింది. అభిమానుల కోలాహలంతో ఘనంగా జరిగిన ఈ కార్యక్రమాన్ని ఈ జనవరి 11, శనివారం సాయంత్రం 6 గంటలకు, పాన్ ఇండియా బిగ్గెస్ట్ బ్లాక్బస్టర్ కల్కి 2898 ఏడీ సినిమాను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా జనవరి 12, ఆదివారం సాయంత్రం 5:30 గంటలకు, సంక్రాంతి సంబరాలు ఫైర్ ఎం వైల్డ్ ఫైర్ ప్రత్యేక కార్యక్రమ జనవరి 13, సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు ప్రసారం చేయనుంది మీ జీతెలుగు! కాకినాడ వేదికగా జరిగిన 'సంక్రాంతి సంబరాలకి వస్తున్నాం' కార్యక్రమంలో జీ తెలుగు తారలతో పాటు 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా నుంచి విక్టరీ వెంకటేష్, దర్శకుడు అనిల్ రావిపూడి, హీరోయిన్లు ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి, సీనియర్ నటులు రాజేంద్రప్రసాద్, గౌతమి, శ్రీలక్ష్మి, శివపార్వతి, కమెడియన్ శ్రీనివాస్ రెడ్డి, నిర్మాత శిరీష్ పాల్గొని అభిమానులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. యాంకర్ రవి, అషు రెడ్డి వ్యాఖ్యాతలుగా వ్యవహరించిన అద్భుతమైన ప్రదర్శనలు, సరదా సంభాషణలతో సందడిగా సాగింది. ఈ సంక్రాంతి సంబరాల్ని మరింత ప్రత్యేకంగా మార్చేందుకు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన మోస్ట్ అవైటెడ్ గ్లోబల్ బ్లాక్ బస్టర్ కల్కి 2898 ఏడీ సినిమాని అందిస్తోంది జీ తెలుగు. పురాణాలు, సైన్స్ ఫిక్షన్, అదిరిపోయే విజువల్స్ మేళవించిన ఈ సినిమాలో అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, ప్రభాస్, దీపికా పదుకొణె వంటి నటుల అద్భుత నటన ఈ సినిమాని ప్రపంచ వ్యాప్తంగా సినీ ప్రేక్షకులను మెప్పించి బిగ్గెస్ట్ హిట్గా నిలిపింది. ఈ సినిమా చూసే ప్రేక్షకులకు జీ తెలుగు మరో అద్భుత అవకాశం కల్పిస్తోంది. Watch&Win కాంటెస్ట్ని నిర్వహిస్తోంది జీ తెలుగు.మీరు చేయాల్సిందల్లా కల్కి సినిమా చూస్తూ టీవీ స్క్రీన్పై వచ్చే క్యూఆర్ కోడ్ని స్కాన్ చేయడం లేదా www.kalkionzeetelugu.zee5.comలో లాగిన్ అయి కల్కి గేమ్ ఆడి అదిరిపోయే బహుమతులు గెలవచ్చు. ఈ కాంటెస్ట్లో గెలిచిన మొదటి అయిదుగురు కల్కి 2 సెట్స్ సందర్శన, 100 మంది కల్కి థీమ్తో అదిరిపోయే బహుమతులు అందుకోవచ్చు.ఇంకెందుకు ఆలస్యం మీరూ ఈ కాంటెస్ట్లో పాల్గొనండి! జీ తెలుగు సంక్రాంతి సంబరాలకి కొనసాగింపుగా సంక్రాంతి సంబరాలు ఫైర్ ఎం వైల్డ్ ఫైర్ కార్యక్రమం సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు ప్రసారం కానుంది. యాంకర్ రవి, వర్షిణి వ్యాఖ్యాతలుగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో సినీ ప్రముఖులు, జీ తెలుగు తారలు అత్తలు, కోడళ్లు పేరున రెండు టీమ్లుగా ఏర్పడి వినోదం పంచేందుకు పోటీపడ్డారు. బేబీ సినిమా ఫేమ్ వైష్ణవి చైతన్య, యాంకర్ ప్రదీప్ మాచిరాజు, వందేమాతరం శ్రీనివాస్,సీనియర్ హీరోయిన్ రాధ, మన్మథుడు సినిమా ఫేమ్ అన్షు, దర్శకుడు, నటుడు ఎస్.జె.సూర్య హాజరై అందరిలో మరింత ఉత్సాహం నింపారు. వినోదభరితంగా సాగిన ఈ కార్యక్రమాలను జీ తెలుగు వేదికగా మీరూ తప్పకుండా చూడండి!

## సెయింట్ థెరిస్సా మహిళా కళాశాలకు నార్త్ ఏ ప్లస్ గ్రేడ్





**ఏలూరు,మేజర్‌న్యూస్:** స్థానిక సెయింట్ థెరెసా స్వయం ప్రతిపత్తి మహిళా కళాశాలకు నార్త్ ఏ ప్లస్ గ్రేడ్ లభించిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ పి మెర్సీ తెలియజేశారు. నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ అనేది భారతదేశంలో ఉన్నత విద్యా సంస్థలను అంచనా వేసి గుర్తింపుని ఇచ్చే ఒక పబ్లిక్ అటానమస్ బాడీ. ఇది ప్రధానంగా యూజీసీ నిధులతో పనిచేస్తుంది. ఈనెల 3,4 తేదీలలో సెయింట్ థెరెసా మహిళా కళాశాలను సందర్శించిన నాక్ బృందం పాఠ్యాంశాలకు సంబం ధించి, బోధన అభ్యసనం, మూల్యాంకనం, పరిశోధన, ఆవిష్కర ణలు, కళాశాలలోని వసతులు మౌలిక సదుపాయాలపై నివేది కను సమర్పించింది. దానిని అనుసరించి నాక్ కమిటీ వారు 3.34 సిజిపిఏతో ఏ ప్లస్ గ్రేడ్‌ను నిర్ధారించారని తెలియజేశారు.

## అంబేద్కర్‌ని అవమానించిన అమిత్ షాను సస్పెండ్ చేయాలి



నర్సాపురం,మేజర్ న్యూస్: పార్లమెంటు సాక్షిగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానకరంగా మాట్లాడిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా ను సస్పెండ్ చేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి బాబ్జి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. గురువారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా బాబ్జి మాట్లాడుతూ అంబేద్కర్ ఆధ్వర్యంలో రచించిన రాజ్యాంగం కల్పించిన పదవిని అనుభవిస్తూ అవమానకరంగా మాట్లాడటం వేయమైన చర్య అన్నారు. అమిత్ షావ్యాఖ్యలను ఉపసంహరించుకుని, భారత జాతికి క్షమాపణ చెప్పి, పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ వైయస్ షర్మిల పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిరసన తెలుపుతున్నట్లు బాబ్జి అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ గాదిరెడ్డి వనమయ్య, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కామన ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

## వేద విద్యార్థి మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి



**కైకలూరు,మేజర్‌న్యూస్:**వేద విద్యార్థి మృతికి కారకులైన వారిని గుర్తించి చట్టప్రకారం వెంటనే కఠినంగా శిక్షించాలని ఆదిశైవసంఘం ఏలూరు జిల్లా జాయింట్ సెక్రెటరీ చావలి శంకరశాస్త్రి ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. నరసరావుపేట లోని తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేద పాఠశాలలో కైకలూరు మండలం భుజబలపట్నం గ్రామానికి చెందిన కే శివశ్రీ, ఛాయాదేవి దంపతుల కుమారుడు సూరజ్(18) ను వేదవిద్యకి చేర్పించారు. నాలుగు సంవత్సరాల క్రితం వేద అభ్యాసం ప్రారంభించాడు. తమకుమారుడు వేదాధ్యయనం చక్కగా చేస్తున్నాడని సంతోషిస్తున్న సమయంలో బుధవారం రాత్రి వేద పాఠశాలలోని హాస్టల్ గదిలో ఫ్యాన్ కు ఉరి వేసుకుని మరణించాడు.

తమకు లేక లేక కలిగిన ఏకైక సంతానం కావడంతో తల్లిదండ్రుల బాధ వర్ణనాతీతంగా మారింది. విద్యార్థి మృతికి పలు ఆరోపణలు వెల్లువెత్తుతుండగా పాఠశాల ప్రిన్సిపాల్ వ్యవహార శైలి కారణంగానే సూరజ్ ఆత్మహత్యకు పాల్పడ్డాడని విమర్శలువ స్తున్నాయి. దీనిపై వెంటనే విచారణ చేపట్టి నిజా నిజాలను వెలికి తీసి దోషులను కఠినంగా శిక్షించాలని అర్చక సంఘం డిమాండ్ చేస్తుందన్నారు.

# అభయ మహిళా రక్షక దళ వాహనం ప్రారంభించిన ఎస్పి,జేసి



ఏలూరు,మేజర్ న్యూస్: స్థానిక అమీనా పేటలో ఉన్న శ్రీ సురేష్ చంద్ర బహుగుణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ,జిల్లా జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి బాలికలు మహిళలు వృద్ధులకు రక్షణ కల్పించాలని ముఖ్య ఉద్దేశంతో ఏర్పాటు చేయబడిన అభయ మహిళా రక్షక దళ సభ్యులు ఉపయోగాలను గురించి ప్రజలకు దృశ్య రూపం ద్వారా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాలని అభయ వాహనంను ఏర్పాటు చేశారు. విద్యార్థినిలతో కలిసి జండా ఊపి ప్రారంభించిన జిల్లా ఎస్పీ,జిల్లా జాయింట్ కలెక్టర్.ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరయ్యారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి అర్థమయ్యే రీతిలో దృశ్య రూపంలో ప్రచార కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ప్రారంభించడం చాలా ఆనందదాయకమని దీనిద్వారా ప్రతిఒక్కరూ సమాజంలో జరుగుతున్న టువంటి అసాంఘిక కార్యకలాపాల నిర్మూలన కొరకు పోలీసు వారి సహాయ సహకారాలు ఎలా పొందవచ్చు అని అన్నారు. విషయాలపై టోల్ ఫ్రీ నెంబర్లు 112,1098,1930 లను గురించి ప్రజలకు తెలియ చేసే మహత్కరమైనటువంటి కార్యక్రమాల్ని జిల్లా ఎస్పీ ప్రారంభించరని ధాత్రి రెడ్డి తెలిపారు. విద్యార్థినిలతో మాట్లాడుతూ వాహనం ముఖ్య ఉద్దేశాన్ని వారు ఏవిధంగా అర్థం చేసుకున్నారనే విషయాలపై విద్యార్థినిలతో మమేకమై దాని ఉపయోగాలను గురించి విద్యార్థులను అడిగి మరీ తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కెప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాల నిర్మూలన కొరకు జిల్లాలో ఏర్పాటు చేయబడిన 112కు సమాచారాన్ని అందించిన 10నిమిషాల వ్యవధిలో బాధితులకు సత్వర న్యాయం అందించడం జరుగుతుందని, సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా ఎక్కువగా జరుగుతున్న సైబర్ నేరాల నిర్మూలన కొరకు అవగాహన కల్పించాలని ఉద్దేశంతో ఈ వాహనం ద్వారా ప్రజలకు అవగాహనను కల్పించడం జరిగిందన్నారు. జిల్లా ఎస్పీతో జిల్లా అదనపు ఎస్పి ఎన్ సూర్యచంద్రరావు,మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం సుబ్బారావు, మహిళా పోలీస్ స్టేషన్ మహిళా ఎస్సై కాంతి ప్రియ, శ్రీ సురేష్ చంద్ర బహుగుణ ఇంగ్లీష్ పోలీస్ స్కూల్ ప్రిన్సిపాల్ ,ఆర్ఎస్ఐ నరేంద్ర ,అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ద్వారకాతిరుమల దేవస్థానం వద్ద భద్రతా ఏర్పాట్లపై సమీక్ష

ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: ద్వారకాతిరుమల పుణ్యక్షేత్రంలో రానున్న ఏకాదశి పండుగ నేపథ్యంలో ద్వారకాతిరుమల దేవస్థానం వద్ద భద్రతా ఏర్పాట్లు గురించి వచ్చే భక్తుల సంఖ్యను గురించి దేవాలయం సిబ్బంది,పోలీస్ సిబ్బంది ముందస్తు ప్రణాళికలను గురించి క్షేత్రస్థాయిలో ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ దేవాలయ సిబ్బందితో కలిసి ప్రణాళికను సిద్ధం చేశారు. ఏకాదశి పర్వదిన సందర్భంగా భక్తులు వివిధ మార్గాల ద్వారా ద్వారకాతిరుమలకు విచ్చేసే నేపథ్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు గాని ఆటంకాలు గాని కలగకుండా ఎక్కడెక్కడ క్యూ లైన్లో ఏర్పాటు చేయాలి, దేవస్థాన ప్రాంగణంలో ఉన్న ప్రాంతాలలో సౌకర్యాలను క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి దైవదర్శనానికి వచ్చే ప్రతిభక్తునికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దైవదర్శనం జరిగేలాగా సిబ్బందిని ఎక్కడెక్కడ నియమించాలనే విషయాలపై సీసీటీవీలో



పర్యవేక్షణ డ్రోన్ కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేయాలని అధికారులకు దశ దిశ ను నిర్దేశించిన జిల్లా ఎస్పీ.

# సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి





## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం,మేజర్న్యూస్ : స్థానిక కలెక్టరేట్ జిల్లా ఖజానా కార్యాలయం నందు సంక్రాంతి సందర్భంగా ఏర్పాటుచేసిన బొమ్మల కొలువును జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి గురువారం జ్యోతిని వెలిగించి ప్రారంభించి, ఖజానా కార్యాలయ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి సంబరాలు సాంప్రదాయం ఉట్టిపడేలా వేడుకగా జిల్లా ట్రెజరీ అధికారి ఆడారి గణేష్ ఆధ్వర్యంలో నిర్వహించడాన్ని ప్రశంసించారు. కోలం ముగ్గులను, బొమ్మల కొలువును అలంకరణలను పరిశీలించి చాలా బాగుందని కితాబ్ ఇచ్చి, ఈ అలంకరణలో పాల్గొన్న మహిళా సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ట్రెజరీ కార్యాలయంలో తెలుగు సంక్రాతి పండుగను పురస్కరించుకొని గురువారం నుండి మూడు రోజులు పాటు సంక్రాంతి సంబరాలు నిర్వహించు కోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రంగవల్లులు, పువ్వులతో కార్యాలయాన్ని అలంకరించటం, బొమ్మల కొలువు, భోగి మంట, చెరుకు గెడలు,పూర్ణకలశాలు, ధాన్యపు కంకులు, రేగిపళ్ళు మొదలైన వాటితో సంక్రాంతి శోభను తీర్చిదిద్దారు. గురువారం మధ్యాహ్నం సంక్రాంతి వంటలైన క్షీరాన్నం, కొబ్బరి అన్నం, చింతపండు పులిహోర, పెరుగు ఆవడ,అరిసెలు, బూరెలు, గారెలు, బొబ్బట్లు, కాజాలు, సున్నుండలు, లడ్డూలు పూతరేకులు, కజ్జికాయలు, జంతికలు,అప్పడాలు, ఉలవచారు, పచ్చిపులుసు, రోటి పచ్చడి మొదలైన పిండివంటలను సిబ్బంది స్వయంగా తయారుచేసి ఆహుతులకు సంక్రాంతి విందును ఏర్పాటు చేశారు. తొలుత సంక్రాంతి సందర్భంగా వంటలు, ముగ్గులు, క్రీడలు పోటీలను నిర్వహించి చివరిగా విజేతలకు బహుమతి ప్రదానం చేయడం జరిగింది.ఈ వేడుకలలో జిల్లా ట్రెజరీ అధికారి ఆడారి గణేష్, సహాయ ట్రెజరీ అధికారి అబ్దుల్ హాకీం, ఎస్ టి ఓలు జె.రామారావు, ఇ.హిమబిందు, ఎ.రవివర్మ, పి.హరిబాబు, ఎ.వి. శివాజీ, ట్రెజరీ అసోసియేషన్ అధ్యక్షులు యు.వి.పాండురంగారావు సినియర్ అకౌంటెంట్లు జె.మౌనిక, జ్యోతి, పి. వినీల, పి.విశాలి, జి.చంద్ర శేఖర రావు, సాయి బాలాజీ, ఎ. శ్రీనివాస్ రావు, ఎం.జగదీశ్వర రాజు, యం. సత్యనారాయణ, ప్రసాద్ బాబు, భాస్కర్, శోభన్, సూర్యనారాయణ, అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు. ఈవేడుకలకు ప్రత్యేక ఆహ్వానితులుగా జిల్లా రెవిన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణ రెడ్డి, డిపిఆర్ఓ టి.నాగేశ్వరరావు, జిల్లా దేవాదాయ శాఖ అధికారి ఈ సుబ్బారావు, బీసీ వెల్ఫేర్ అధికారి గణపతి రావు, డిఎంహెచ్వో భాను నాయక్, ఐసిడి ఎస్పిడి మీసుజాతరాణి, తదితరులు పాల్గొని తిలకించారు.

# ఐఎల్ లాయర్స్ డైరీ ఆవిష్కరణ



ఏలూరు,మేజర్ న్యూస్: ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) 2025 డైరీ ని ఏలూరు స్ఫూర్తి భవన్లో గురువారం ఐఏఎల్ ఏలూరు యూనిట్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐ ఏ ఎల్ ఏలూరు జిల్లా నాయకులు బండి వెంకటేశ్వరరావు, నగర ఐ ఏ ఎల్ నాయకులు వాకాడ రాజారావు, పిఎస్ చందు మాట్లాడుతూ ఐఏఎల్ ఏర్పడిన నాటి నుండి దేశంలో,రాష్ట్రంలో, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో న్యాయవాదుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుందన్నారు. అలాగే న్యాయవాదులపై జరుగుతున్న భౌతిక దాడులను ఖండిస్తూ, వాటికి వ్యతిరేకంగా ఆందోళన చేస్తూ, న్యాయవాదులకు రక్షణగా ఐఏఎల్ నిలబడుతుందని వారు తెలిపారు. న్యాయవాదుల వెల్ఫేర్ బోర్డు ద్వారా న్యాయవాదులకు ఇప్పుడు అందిస్తున్న సౌఖర్యాలకు అదనంగా మరిన్ని సౌకర్యాల కోసం, రాయితీల కోసం ఐ ఏ ఎల్ మిగతా న్యాయవాదుల సంఘాలతో కలిసి కృషి చేస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పి పి శాస్త్రి, విశ్రాంతి జడ్జి ఏ లక్ష్మి, న్యాయవాదులు రాజనాల రామ్మోహనరావు, చిక్కా భీమేశ్వరరావు, పివి రత్నం, బలగం బాలాజీ ఏఐటీయూసీ నాయకులు ఎం కృష్ణ చైతన్య, ఆర్ శ్రీనివాస డాంగే, పుప్పాల కన్నబాబు, ఏ అప్పలరాజు, బి శ్రీనివాసరావు ఏ ఐ ఎస్ ఎఫ్ నాయకులు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ యువజన దినోత్సవం



ఏలూరు,మేజర్ న్యూస్ : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం విద్యార్థులు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గుత్తా గిరిబాబు మాట్లాడుతూ స్వామి వివేకానంద తన జీవితాంతం భారతదేశ ఔన్నత్యాన్ని చాటడానికి యువతను మేల్కొలిపి దేశాభివృద్ధిలో వారిని భాగస్వాములు చేయడానికి కృషి చేశారని అన్నారు.అనంతరం కళాశాల సిపిడిసి మెంబర్ ఎల్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ స్వామి వివేకానందుని బోధనల ద్వారా భౌతిక మరియు ఆధ్యాత్మిక వికాసాల్లో సమన్వయం సాధించాల్సిన అవసరం తెలుస్తుందన్నారు.అనంతరం వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం రాంబాబు ప్రసంగించారు.తెలుగు అధ్యాపకులు ఎస్ పరమేశ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. కార్యక్రమంలో వివిధ విభాగాల అధ్యాపకులు వి.వెంకట్రావు,కే రమేష్,డాక్టర్ ఎం విజయ్ కుమార్, టీవీఎస్ పద్మావతి,ఎం కృష్ణ చైతన్య,టి వెంకట దుర్గాప్రసాద్, డాక్టర్ పిఆర్ కావ్య శ్రీ,ఎస్ సుస్మలత,డి సుజాత తదితరులు పాల్గొన్నారు.

# కోడి పందాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు



పెనుగొండ,మేజర్ న్యూస్ : కోడి పందాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసు కుంటామని పెనుగొండ ఎస్సై గంగాధర్ హెచ్చరి ంచారు. గురువారం పెను గొండ మండల రెవెన్యూ కార్యాలయంలో ఎమ్మార్వో అనిత కుమారి, పెనుగొండ ఎస్సై జి.గంగాధర్ సమావేశం నిర్వహించారు. సంక్రాంతి సందర్భంగా కోడి పందాలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని సంక్రాంతి సందర్భంగా ఎవరైనాపందాలు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# సమాచార శాఖ కార్యాలయంలో ఘనంగా సంక్రాంతి వేడుకలు

**భీమవరం, మేజర్ న్యూస్:** ఆధ్యాత్మికతతోపాటు మానవ సత్సంబంధాలు, పండగల సాంప్రదాయాల్లో కలిసి ఉంటాయని అది సంక్రాంతి పండుగలో స్పష్టంగా కనిపిస్తుందని డిపిఆర్ఓ టి.నాగేశ్వరరావు అన్నారు.గురువారం స్థానిక కలెక్టరేట్ లోని జిల్లా సమాచార శాఖ కార్యాలయం నందు సంక్రాంతి వేడుకలను సిబ్బంది ఆనందోత్సాహాల మధ్య కేకును కట్ చేసి పరస్పరం సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా డిపిఆర్ఓ టి.నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగు వారికి సంక్రాంతి, తమిళులకు పొంగల్ పేరు ఏదైనా పండగ ఒకటే అన్నారు. సంక్రాంతి అంటే పుణ్యకాలం అని, మకర రాశిలో సూర్యుడు ప్రవేశించే కాలాన్ని ఉత్తరాయణ పుణ్యకాలంగా పరిగణించడం జరుగుతుందన్నారు. పవిత్రమైన, శాస్త్రోక్త సత్కర్మలకు ఈ పుణ్యకాలం ప్రధానమైందిగా చేపుతారాన్నారు. ఆచరించే పద్ధతులలో మాత్రం భిన్నత్వం కనిపిస్తుందన్నారు. దేశమంతటా ఈ పర్వదినానికి ప్రాముఖ్యత ఉన్న 'తిల సంక్రాంతి' గా కొన్నిచోట్ల వ్యవహరించే ఈ పర్వదినములో నువ్వుల్ని దేవతలకు నివేదించే ప్రసాదాల్లో వినియోగిస్తారన్నారు. వ్యవసాయ ప్రధానమైన మనదేశంలో పంటలు చేతికి వచ్చే కాలం అని, సంపదను, ఆనందాన్ని కుటుంబంతో, సమాజంతో పంచుకుని సంతోషించే వేడుకలు ఎంతో సందడి చేస్తాయన్నారు. పాడి పంటలు సమృద్ధిగా ఇళ్లకు వచ్చే కాలం కావడంతో భోగి అంటే భోగ భాగ్యాలను అనుభవించే రోజుగా ఉంటుందన్నారు. పాతకు స్వస్తి చెప్పి నూతనత్వానికి స్వాగతం పలుకుతూ




ప్రతి ఇంటి ముందు భోగి మంటలలో పనికిరాని బట్టలు, వస్తువులను వేసి అరిష్టాలను, పీడలను తొలగించుకుంటారాన్నారు. రంగవల్లుల శోభతో దివ్యత్వం, కళా నైపుణ్యం గోచరిస్తాయన్నారు. స్నానం, దానం, పితృతర్పణం, దేవతలను పూజించడం వంటివి సంక్రాంతి పండుగలో భాగమన్నారు. ఈ వేడుకలలో విశ్రాంతి సమాచార ఇంజనీర్ వెంకటేశ్వరరావు, సీనియర్ అసిస్టెంట్ కెటియంకె సత్యనారాయణ రాజు, పబ్లిసిటీ అసిస్టెంటు చించిలి శ్రీనివాస నెహ్రూ, జూనియర్ అసిస్టెంట్ పులి రవితేజ, రికార్డు అసిస్టెంట్ దేవరకొండ సోమరాజు, ఫోటోగ్రాఫర్ పి.వై రత్నాకర్, టెక్నికల్ సభార్డినేట్ పి.వీరభద్రం, ఆఫీస్ సవార్డినేట్ జె.రాజేష్ పాల్గొన్నారు.


# మండలంలో రీ సర్వే సభలు ప్రారంభం : తాసిల్దార్




**నరసాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** గ్రామ సరిహద్దులు గుర్తించటం, ప్రభుత్వ భూములు గుర్తించి సరిహద్దులు వేయటం, జురాయితీ భూములను గుర్తించి డాక్యుమెంట్లు పరిశీలించే కార్యక్రమాన్ని గురువారం మండలంలోని మల్లవరం గ్రామంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు గ్రామ సర్పంచ్ సంధి సుజాత అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న తాసిల్దార్ రాజరాజేశ్వరి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో మండలంలోని ఏడు గ్రామాల్లో రీసర్వే నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మల్లవరం గ్రామంలో భూముల రిసర్వే ప్రారంభించినట్లు తెలిపారు. సుమారు 45 రోజులపాటు సర్వేయర్, వీఆర్వో, సంబంధిత అధికారులతో సర్వే నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. గ్రామ సరిహద్దులు తేల్చిన అనంతరం, ప్రభుత్వ భూములను గుర్తిస్తామని, మూడవ దశలో రైతుల భూములను కొలవటం,సరిహద్దులు నిర్ణయించడం జరుగుతుందని రైతులంతా ఈఅవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ ప్రసాద్, నీటి సంఘం అధ్యక్షులు పు లకండ వీరరాఘవులు, ఆర్ఐ లక్ష్మీనారాయణ, వీఆర్వో స్వామి, సంధి నరసింహారావు, చలంకూరు మాణిక్యాలరావు, పులకండం త్రినాధ్ తదితరులు పాల్గొన్నారు.

# బుట్టాయిగూడెం సిపిఐ కార్యాలయాన్ని నిర్మించండి



## – తాసిల్దార్‌ను సస్పెండ్ చేయాలి : అక్కినేని వనజ

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** బుట్టాయిగూడెం మండల సిపిఐ కార్యాలయాన్ని కూల్చివేసిన బాధ్యులే పునర్ నిర్మించాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. బుట్టాయి గూడెం కార్యాలయం కూల్చివేత ఘటనను నిరసిస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో స్థానిక జిల్లాకలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు .కార్యాలయం కూల్చివేత సిగ్గు సిగ్గు,వామపక్షాల ఐక్యత వర్ధిల్లాలి, తాసిల్దారును సస్పెండ్ చేయాలని,సిపిఐ కార్యాలయాన్ని అధికారులే పునర్ నిర్మించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అక్కినేని వనజ మాట్లాడుతూ గత నెల 26న సిపిఐ శత వార్షికోత్సవాలు జరుపుకుంటున్న సందర్భంలో గత 30 సంవత్సరాలుగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనేక కార్యకలాపాలు నిర్వహిస్తున్న సిపిఐ కార్యాలయాన్ని స్థానిక తాసిల్దార్ ఎటువంటి నోటీసు జారీ చేయకుండా పోలీసు సిబ్బందితో కూల్చివేయడం అప్రజాస్వామిక చర్య అని విమర్శించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో పీసా చట్టం అనుమతి లేకుండా ఎటువంటి కూల్చివేతలు ఉండకూడదన్నారు. అయినా స్థానిక తాసిల్దార్ నిర్లక్ష్యంగా ఎటువంటి సమాచారం లేకుండా పార్టీ కార్యాలయాన్ని కూల్చివేయడం దుర్మార్గపు చర్యలు అన్నారు. సిపిఎం నాయకులు కే.శ్రీనివాస్ మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ కార్యాలయాలు ప్రజా సమస్యల పరిష్కారానికి కేంద్ర బిందువుగా పనిచేస్తూ ఉంటాయన్నారు. ఈ ధర్నాలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నగర కమిటీ సభ్యులు కాకి నాని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎండి మున్నీరు బండి వెంకటేశ్వరరావు సిపిఐ ఏలూరు ఏరియా కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పుప్పాల కన్నబాబు, మైసాక్షి వెంకటాచారి, బాడిస రాము, సన్నేపల్లి సాయిబాబా, కంచర్ల గురవయ్య, జేవి రమణ రాజు,కొండేటి బేబి, ఏపీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కారం దారయ్య, బికేయంయు జిల్లా కార్యదర్శి కుంచే వసంతరావు, ఏఐటీయూసీ ఏలూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రెడ్డి శ్రీనివాస్ డాంగే, కంకిపాటి బుచ్చిబాబు, సిపిఐ కామవరపుకోట మండల కార్యదర్శి టీవీఎస్ రాజు, ఏలూరు ఏరియా సమితి సహాయ కార్యదర్శి కురెళ్ళ వరప్రసాద్,జిల్లా కౌన్సిల్ సభ్యులు మావూరి విజయ, అడ్డగర్ల లక్ష్మి ఇందిరా, నాగం అచ్చుత్, ఎంఏ హకీం,భజన్ శ్రీ శ్రీనివాస్, కే కృష్ణమాచార్యులు,బి.కృష్ణ ప్రసాద్, వీరమల్లు దత్తాత్రేయ, బేతాళ వినోద్, రత్నకుమార్, గొర్లి స్వాతి, ఉప్పులూరి లక్ష్మి, భవాని, బి.శ్రీదేవి, ఆలూరి రమేష్, సాయన బాలు, అభిలాష్ కుమార్,ఆదినారాయణ, బేతా శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## టి.నర్సాపురం సొసైటీ చైర్మన్ పదవి బీసీకా? ఓసీకా ?



**టీ.నర్సాపురం,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం త్వరలో సహకార సంఘాలకు మరోసారి త్రీ మెన్ కమిటీల నియామకం చేయనున్న తరుణంలో టీ.నర్సాపురం సహకార సంఘం అధ్యక్ష పదవి పై మండలంలో చర్చ ప్రారంభమైంది. ఇప్పటివరకు అధ్యక్షు లుగా ఓసి వర్గానికి చెందిన వారే సేవలు అందించారు. త్రిసభ్య కమిటీ నియామకంలో నామినేటెడ్‌గా ఇచ్చిన పదవుల్లో కూడా ఓసి వర్గానికి చెందిన వారే ఉండటం విశేషం. అయితే ఈసారైనా సొసైటీ చైర్మన్ పదవి బీసీ వర్గానికి దక్కుతుందా? లేక యధావిధిగా మళ్లీ ఓసీలకే దక్కుతుందా? అనే అంశం తెరపైకి వచ్చింది. అయితే ఈసారి బీసీలకు ఆ పదవి ఇవ్వాలనే వాదన వినిపిస్తోంది. కాగా ఇప్పటివరకు దేవరపల్లి వీరరాఘవలు, దేవరపల్లి సత్యనారాయణ, దేవరపల్లి ముత్తయ్య, కొనకళ్ళ శ్రీరాములు, కొల్లి ప్రసాద్,కొల్లి నారాయణరావు,కొల్లి రమేష్, చాగ్రాతి శేషగిరిరావు టీ.నర్సాపురం సొసైటీకి సేవలందించారు. ఇప్పటివరకు బీసీలకికానీ, ఎస్.సిలకు కానీ అవకాశం రాలేదు. అయితే ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినందువల్ల ఈ సారైనా మార్పు జరుగుతుందా? బీసీ అభ్యర్థులకి అవకాశం లభిస్తుందా? అని పలువురు చర్చించుకుంటున్నారు. ఈ అంశం త్వరలోనే జిల్లా కేంద్రానికి చేరనున్నట్టు సమాచారం. మరికొన్ని రోజుల్లో ఈ అంశంపై స్పష్టత రానున్నట్టు తెలిసింది. అయితే చివరికి ఏం జరుగుతుందో వేచి చూడాల్సిందే.

## 10 పరీక్షల్లో నూరు శాతం ఫలితాలు సాధించాలి

### – రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచేలా ప్రత్యేక దృష్టి పెట్టాలి





**భీమవరం,మేజర్‌న్యూస్ :** స్థానిక యస్ఆర్ కెఆర్ ఇంజనీరింగు కళాశాల సమావేశ మందిరంలో పశ్చిమగోదావరి జిల్లా – పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో గురువారం డివిజన్ స్థాయి విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులతో కలసి పదవ తరగతి పరీక్షా ఫలితాలపై తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలపై జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ మార్చి 15వ తేదీన నుండి జరగనున్న పదవ తరగతి పరీక్ష ఫలితాలు నూటికి నూరుశాతం ఉత్తీర్ణత సాధించడంతోపాటు మన పశ్చిమ గోదావరి జిల్లాను రాష్ట్రంలోని ప్రథమ స్థానం నిలిచేలా సమిష్టిగా కృషి చేయాలన్నారు. యస్ ఏ –1 పరీక్షలు ఉత్తీర్ణత శాతాన్ని అనుసరించి పక్కా ప్రణాళికలు సిద్ధం చేసుకుని అమలు చేయాలన్నారు. ప్రత్యేక తరగతులు సమర్థవంతంగా నిర్వహించాలని, తూతూ మంత్రంగా నిర్వహిస్తే సహించేది లేదని, ఆకస్మిక తనిఖీలు చేస్తానని బాగుంటే అభినందిస్తానని లేదంటే తక్షణం చర్యలు తీసుకుంటాని అన్నారు. విద్యార్థినులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌లపై అవగాహన కల్పించాలన్నారు. ఆడపిల్లనుండి ఏటువంటి చిన్న ఫిర్యాదు వచ్చినా వెను వెంటనే పరిష్కరించాలని, కాలయాపన చేస్తే పరిస్థితి చెయ్యిదాటి పోతుందని ముందుగానే తగు జాగ్రత్తలు తీసుకుంటే సమస్యలు తలెత్తవని అన్నారు. విద్యార్థులలో పరీక్షలు భయాన్ని తగ్గించడానికి, ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించి సామర్థ్యాన్ని పెంచాలని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, సర్వశిక్ష అభియాన్ అడిషనల్ ప్రాజెక్టు కో–ఆర్డినేటరు పి.శ్యామ్ సుందర్, జిల్లా కమ్యూనిటీ మోబిలైజేషన్ అధికారి వై.చంద్ర శేఖర్, డివైఇవో పి.నాగరాజు, మండల విద్యాశాఖ అధికారులు, ఉన్నత పాఠశాలల ప్రధానో ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.